క్లుప్తంగా

మార్చి 4నుంచి మార్కండేయ స్వామి జాతర

చండూరు : మండల కేంద్రంలో గల మార్కండేశ్వర స్వామి జాతరను మార్చి 4నుంచి నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్ రావిరాల నగేష్ తెలిపారు. గురువారం ఆలయంలో నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో పులిపాటి ప్రసన్న, గుర్రం భిక్షమయ్య, కోమటి వీరేశం, కోమటి సత్యనారాయణ, గంజి శ్రీనివాసులు, జూలూరు ఆంజనేయులు పాల్గొన్నారు.

జేఈఈలో నేహలతకు 93.22 పర్సంటైల్



తిప్పర్తి : మండలంలోని రాజుపేట గ్రామానికి చెందిన బైరోజు బ్రహ్మాచారి -కల్యాణి దంపతుల కుమార్తె బైరోజు నేహలత ఇటీవల విడుదలైన జేఈఈ మెయిన్స్ ఫలితాలలో 93.22 పర్సంటైల్ సాధించింది. గౌలిదొడ్డిలోని సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో ఇంటర్ రెండో సంవత్సరం చదువుతున్న బైరోజు నేహలత 93,22 పర్సంటైల్ సాధించినందుకు గాను సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, ఎస్సీ డీడీ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎన్.శ్రీధర్, గురుకుల కార్యదర్శి అలుగు వర్షిణి, ప్రిన్సిపల్ కల్పన అభినందించారు.

బహుమతులు అందజేత

నల్లగొండ : ఉద్యోగులు తమ వృత్తితో పాటు ఆటలు పాటల్లో కూడా పాల్గొనాలని భారత ఆహార సంస్థ జిల్లా డివిజనల్ మేనేజర్ సువీన్ కుమార్ అన్నారు. గురువారం ఎఫ్‌సీఐ 61వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ఉద్యోగులకు నిర్వహించిన క్రీడల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో సంస్థ అధికారులు రాఘవేంద్ర సింగ్, ప్రసాద్, కృష్ణవేణి, సుకుమార్, బి ల్లా శ్రీనివాసరావు, సతీష్‌రెడ్డి, సుమిత్, శుభక ర్, కరుణాకర్, సజిత్, గోపిచంద్ పాల్గొన్నారు.

టీబీ రహిత సమాజానికి పాటుపడాలి



ఆశాకార్యకర్తకు టీబీ వ్యాక్సిన్ టెస్టింగ్ డోస్ వేస్తున్న వైద్యసిబ్బంది

శాలిగౌరారం : టీబీ రహిత సమాజం కోసం ప్రతిఒక్కరూ పాటుపడాలని మండల వైద్యాధికారి శ్వేత అన్నారు. స్థానిక పీహెచ్‌సీలో గురువారం మండలంలోని ఆశవర్కర్లకు టీబీ వ్యాక్సిన్ టెస్టింగ్ డోసు వేశారు. కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. టీబీ వ్యాక్సిన్‌పై ప్రజలు ఎలాంటి అపోహలకు గురికావద్దన్నారు. వ్యాక్సిన్‌పై గ్రామాలలో విస్తృత ప్రచారం నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

ముగిసిన నల్లగొండ సబ్ డివిజన్ కబడ్డీ పోటీలు

నల్లగొండ : మిషన్ పరివర్తన్- యువతేజంలో భాగంగా పట్టణంలో నల్లగొండ సబ్ డివిజన్ స్థాయిలో నిర్వహించిన కబడ్డీ పోటీలు గురువారం ముగిశాయి. ఈ పోటీల్లో మొదటి స్థానం శాలిగౌరారం, రెండో స్థానం నల్లగొండ రూరల్, మూడో స్థానంలో కేతేపల్లికి చెందిన క్రీడాకారులు నిలిచారు. ఈ సందర్భంగా విజేతలకు నల్లగొండ డీఎస్పీ కె.శివరాంరెడ్డి నగదు ప్రోత్సాహకంతో పాటు షీల్డ్‌లు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. క్రీడలు శారీరక ధృడత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయన్నారు. పోటీలను ఆర్గనైజ్ చేసిన నల్లగొండ వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఏమిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, నల్లగొండ టూటౌన్ ఇన్‌స్పెక్టర్ రాఘవరావు, ట్రాఫిక్ సీఐ రాజు ఎస్‌ఐలు విష్ణు, సైదాబాబు, సాయిప్రశాంత్, సైదులు, శివకృష్ణ, సిబ్బంది, పీఈటీలను, పీడీలను ఆయన అభినందించారు.

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మహిళ గుర్తింపు

కట్టంగూర్: రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన మహిళను గుర్తించినట్లు కట్టంగూర్ ఎస్‌ఐ ఎం. రవీందర్ గురువారం తెలిపారు. ఎస్‌ఐ తెలిపిన వివరాల ప్రకారం.. కేతేపల్లి మండల కేంద్రానికి పగిళ్ల విమలమ్మ(65)కు మతిస్థిమితం సరిగ్గా లేదు. ఈ నెల 1వతేదీ ఇంటి నుంచి బయల్దేరి కట్టంగూర్ మండలం అయిటిపాముల గ్రామ శివారులో చెర్వుఅన్నారం బస్‌స్టాప్ సమీపంలో విజయవాడ-హైదరాబాద్ హైవేపై గుర్తుతెలియని వాహనం ఆమె ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో విమలమ్మ అక్కడికక్కడే మృతిచెందింది. గుర్తుతెలియని మృతదేహంగా గుర్తించి నకిరేకల్ ఆస్పత్రికి తరలించారు. గురువారం మృతురాలి దుస్తులను ఆమె కుమారుడు గుర్తించి ఫిర్యాదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు. మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు ఎస్‌ఐ పేర్కొన్నారు.

వైభవంగా రథోత్సవం

నాంపల్లి : మండలం కేంద్రంలోని శ్రీవేణుగోపాలస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు గురువారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి రథోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో కుంభం కృష్ణారెడ్డి,కోట నర్సింహ, పూల వెంకటయ్య, కొట రఘునంధన్, అనంతరెడ్డి, నాగరాజు, రవీందర్‌రెడ్డి, వెంకన్నగౌడ్ పాల్గొన్నారు.

ఆందోళనలో అన్నదాతలు

- యాసంగిలో వరిపంటలకు ఆశిస్తున్న తెగుళ్లు
- అడుగంటుతున్న భూగర్భజలాలు.. ఎండుతున్న పొలాలు



చీకటిమామిడిలో తెగుళ్లు సోకి ఎర్రబారిన వరిపొలం



సింగారంలో తెగుళ్లు సోకిన పొలానికి మందు పిచికారీ చేస్తున్న రైతు

మునుగోడు : ఈ ఏడాది యాసంగి సీజన్‌లో కొండంత ఆశతో వరిసాగు చేసినా రైతన్నలు ఆందోళన చెందుతున్నారు. ఈ సీజన్‌లో పంట సాగు చేసిన నాటి నుంచి వరికి తెగుళ్లు ఆశిస్తుండగా మరో పక్కా పంట చేతికి వచ్చే సమయంలో భూగర్భజలాలు అడుగంటి పొలాలు ఎండుతున్న పరిస్థితులు కనిపిస్తున్నాయి. నాటువేసిన ప్రారంభంలో గతంలో ఎప్పుడు లేని విధంగా మొగి పురుగు ఆశించగా తీరా పొట్టకు వచ్చే సమయంలో అగ్గి తెగుళ్లు ఆశిస్తున్నాయి. దీనికి తోడు బోర్లు ఎండిపోతుండడంతో రైతన్నలు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. దీంతో వేల రూపాయలు అప్పులు చేసి పంటలు సాగు చేసిన రైతన్నలకు కనీసం పెట్టుబడులు కూడా వచ్చే పరిస్థితులు కన్పించడం లేదు.

అధికమైన పెట్టుబడులు..

గతంలో ఒక ఎకరం వరిపొలం నాటు వేస్తే పొలం దున్నేందుకు రూ.3వేల నుంచి రూ.4వేలు, నాటువేసిన కూలీలకు రూ.4వేలు, ఇతర ఖర్చులు రూ.1500ల చొప్పున మొత్తం రూ.9500ల నుంచి రూ.10,500ల వరకు ఖర్చు వచ్చేది. కానీ ఈ ఏడాది తెగుళ్లు అధికంగా ఆశించడంతో ఒకొక్క రైతు తమ పొలానికి నాల్గు, ఐదు మార్లు మందులు పిచికారీ చేయడంతో ఎకరానికి దాదాపు రూ.4వేల నుంచి రూ.5వేల వరకు అదనంగా ఖర్చు చేయాల్సివచ్చింది. దీంతో తమకు వచ్చే ఆదాయం అంతా మందులకే సరిపోయిందని రైతన్నలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అడుగంటుతున్న భూగర్భజలాలు..

పంట సాగు సమయంలో పుష్కలంగా నీరు పోసిన మోటార్లు ప్రస్తుతం ఎండలు ఎక్కువవుతుండడంతో భూగర్భజలాలు తగ్గుతున్నాయి. కొందరి బోర్లు సగానికిపైగా తగ్గిపోయగా మరికొందరు రైతుల బోర్లు అంతా అంతమాత్రంగా పోస్తున్నాయి. దీంతో ప్రత్యామ్నాయ అవకాశం ఉన్న రైతులు తమ పొలాలు ఎండిపోకుండా కాపాడుకునేందుకు ఇతర రైతుల బోర్లను ముందుగానే అద్దెకు తీసుకొని పంటలను కాపాడుకుంటున్నారు. గతంలో కంటే ఈ ఏడాది మండలంలో మొత్తం 6500 ఎకరాల్లో వరిపంట సాగు చేయగా అందులో దాదాపు 200 ఎకరాలలో పొలాలు ఇప్పటికే ఎండినట్లు పలువురు రైతులు వాపోతున్నారు.

నాలుగుసార్లు మందులు పిచికారీ చేశా



గతంలో ఎప్పుడు లేని విధంగా ఈ ఏడాది వరిపంటకు అధిక తెగుళ్లు ఆశిస్తున్నాయి. గతంలో ఒకటి, రెండు సార్లు మాత్రమే మందులు పిచికారీ చేసేవాళ్లం. ఇప్పుడు తెగుళ్లు అధికంగా ఉండి నాలుగుసార్లు పిచికారీ చేసిని తెగుళ్లు తగ్గడంలేదు. కనీసం పెట్టుబడి కూడా వచ్చే అవకాశం లేదు. దీనికి తోడు భూగర్భజలాలు అడుగంటి బోర్లు తక్కువగా పోస్తున్నాయి. - యంపల్ల వెంకన్న, రైతు, సింగారం

పెట్టుబడి భారీగా పెరిగింది



గతంలో కంటే ఈ యాసంగి సీజన్‌లో వరి పంటకు భారీగా పెట్టుబడి పెరిగింది. ఈ సారి తెగుళ్లు అధికంగా ఆశిస్తుండడంతో ఇప్పటికే నాలుగు, ఐదు సార్లు మందులు పిచికారీ చేశాం. గతంలో కంటే అదనంగా ఎకరానికి రూ.5వేల పెట్టుబడి పెరిగింది. దీనికి తోడు బోర్లలో నీరు తగ్గడంతో పొలం పారించేందుకు పడరాని పాట్లు పడుతున్నాం. పొట్ట దశలో ఎండిపోతుందేమోననే భయంగా ఉంది. - ఉడుగుండ్ల సైదులు, రైతు, ఇప్పర్తి

బీజేపీతోనే దేశం అన్ని రంగాలలో అభివృద్ధి



సమావేశంలో మాట్లాడుతున్న మనోహర్‌రెడ్డి

మునుగోడు : కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉంటే దేశం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని, అందుకు ఏ ఎన్నికలు వచ్చినా బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగిడి మనోహర్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో అధికారంలో కొనసాగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమాని పూర్తిగా విస్మరించిందన్నారు. త్వరలో జరగనున్న నల్లగొండ, ఖమ్మం, వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిలల్లో బీజేపీ నుంచి బరిలో ఉన్న సర్వోత్తమ రెడ్డిని గెలిపించాలని కోరారు. సమావేశంలో కార్యశాల ప్రభారి గోగిరెడ్డి లచ్చిరెడ్డి, నియోజకవర్గ కన్వీనర్ దూడల భిక్షంగౌడ్, కో కన్వీనర్ కాసాల జనార్దన్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి బొడిగే అశోక్‌గౌడ్, మండల అధ్యక్షుడు పెంబళ్ల జానయ్య, నాయకులు భవనం మధుసూదన్‌రెడ్డి, మాదగోని నరేందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

స్నేహితుడి కుటుంబానికి చేయూత



ఆర్థికసాయం అందజేస్తున్న స్నేహితులు

కేతేపల్లి : మండలంలోని కాసనగోడు గ్రామానికి చెందిన దొండకొండ ఉపేందర్ (33) అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. ఉపేందర్‌కు భార్య, కుమారుడు, కూతురు ఉన్నారు. ఇంటి పెద్ద దిక్కును కోల్పోవడంతో కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు పడుతుంది. విషయం తెలుసుకున్న ఉపేందర్‌తో పాటు స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో 2007-08లో పదోతరగతి పూర్తి చేసిన స్నేహితులు డబ్బులు జమచేసి రూ.50వేల చెక్కును గురువారం బాధిత కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో గుండగోని శేఖు, దుర్గం ప్రభాకర్, దుర్గం అశోక్, దుర్గం జానయ్య, ఎస్‌కే. ఖాజా, కె.మధుసూధన్, టి.సతీష్, నిమ్మల రాజు, కె.రాంబాబు, నీలం నవీన్, ఎ.వెంకటేష్, పరమేష్ పాల్గొన్నారు.

సరోజినినాయుడుకు ఘన నివాళులు



చిట్యాలలో సరోజినినాయుడు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

చిట్యాల : భారత స్వాతంత్ర్య సమరయోధురాలు, నైటింగేల్ ఆఫ్ ఇండియా సరోజినినాయుడు జయంతిని, ఆంగ్లభాష దినోత్సవాన్ని మండల కేంద్రంలోని ఆక్స్‌ఫర్డ్ స్కూల్‌లో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా సరోజినినాయుడు చిత్రపటానికి స్కూల్ ప్రిన్సిపాల్ పెద్ది నరేందర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆ స్కూల్‌లో ఆంగ్లభాషను బోధించే ఉపాధ్యాయురాళ్లను సత్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, నమ్ముల ఆనంద్‌కుమార్, పెద్ది పద్మ, షేక్ షమీం, ఎం.ధనలక్ష్మి, ఎస్.జ్యోతి, పి.స్వాతి, పి.రమాదేవి, ఎస్.మాధవి, జుబేదా, కె.మౌనిక, సీహెచ్.ప్రసన్న, ఎస్.కీర్తి, బి.స్వప్న, జే.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆంగ్లభాష దినోత్సవం

శాలిగౌరారం : మండలంలోని వల్లాల గ్రామంలో గల ప్రభుత్వ మోడల్‌స్కూల్‌లో గురువారం ఆంగ్లభాష దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ‘నైటింగేల్ ఆఫ్ ఇండియా’ బిరుదు పొందిన సరోజినినాయుడు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం విద్యార్థులకు ఇంగ్లిష్ భాషపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో మోడల్‌స్కూల్ ఇంగ్లిష్ ఉపాధ్యాయులు చిత్తలూరి సత్యనారాయణ, సంధ్యారాణి, రవి, శ్రీనివాసులు, ఆంజనేయులు, శ్రీరాములు, విద్యార్థులు పాల్గొన్నారు.

కనగల్ : మండలంలోని చిన్నమాదారం ఉన్నత పాఠశాలలో గురువారం ఆంగ్లభాష దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ రచయిత్రి, స్వాతంత్ర్య సమరయోధురాలు సరోజినినాయుడు జన్మదినాన్ని జరుపుకున్నారు. అనంతరం విద్యార్థులకు నిర్వహించిన ఉపన్యాస, వ్యాసరచన, స్టోరీ రైటింగ్, ఇన్విటేషన్ మేకింగ్, క్విజ్ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎజాజ్, కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి, మధుసూదన్, విజయశ్రీ, ఉమాదేవి, సైదమ్మ, విజయ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



శాలిగౌరారం : వల్లాల మోడల్‌స్కూల్‌లో వ్యాసరచన పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు



కనగల్ : మాట్లాడుతున్న కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి

నైపుణ్యాభివృద్ధి శిక్షణకు రఘునందన్ ఎంపిక

మర్రిగూడ : ధాన్యం సేకరణ, సవాళ్లు అనే అంశంపై నైపుణ్యాభివృద్ధి శిక్షణ శిబిరాన్ని భారత ప్రభుత్వం నిర్వహిస్తుంది. ఈ శిక్షణకు పౌర సరఫరాల శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ డిప్యూటీ తహసీల్దార్ మాచన రఘునందన్ ఎంపికయ్యారు. గురువారం హైదరాబాద్ జూబ్లీహిల్స్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో ప్రారంభమైన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాలకు చెందిన పౌర సరఫరాల శాఖ అధికారులను, సివిల్ సప్లయ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీలను ఈ శిక్షణ ఎంపిక చేశారు.

రోడ్డు ప్రమాదంలో యువకులకు తీవ్రగాయాలు

మర్రిగూడ : పొలం నుంచి కూరగాయలు తీసుకోని వస్తున్న ద్విచక్ర వాహనాన్ని కూరగాయల లోడ్‌తో వెళ్తున్న బొలేరో వాహనం ఢీకొట్టడంతో గురువారం ఇద్దరు యువకులకు తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని వట్టిపల్లి గ్రామానికి చెందిన ఎడ్ల ప్రశాంత్ తన బంధువు ఇమ్మానియేల్‌తో కలిసి రాంరెడ్డిపల్లిలోని తన పొలం వద్ద ఉన్న టమాటాలను ద్విచక్రవాహనంపై మర్రిగూడకు తీసుకోని వస్తుండగా అదే సమయంలో శివన్నగూడ గ్రామానికి చెందిన కూరగాయల వ్యాపారి జంగయ్య తన బొలేరో వాహనంలో కూరగాయలను మాల్ నుంచి గట్టుప్పల్‌కు తీసుకెళ్తున్నాడు. రాంరెడ్డిపల్లి గ్రామ సమీపంలోకి రాగానే ద్విచక్రవాహనాన్ని బొలేరో వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ప్రశాంత్‌తో పాటు ఇమ్మానియేల్‌కు తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స హైదరాబాద్‌కు తీసుకెళ్లారు. ఈ ఘటనపై ఎలాంటి ఫిర్యాదు అందలేదని ఎస్‌ఐ తెలిపారు.

తాగునీటి ఇబ్బందులు రాకుండా చూడాలి



మాట్లాడుతున్న ఎంపీడీఓ మాధవరెడ్డి

చండూరు (గట్టుప్పల్) : గట్టుప్పల్ మండలంలో వేసవికాలంలో తాగునీటికి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని గట్టుప్పల్ ఎంపీడీఓ మాధవరెడ్డి కార్యదర్శులకు సూచించారు. గురువారం గట్టుప్పల్ మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో కార్యదర్శులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. నర్సరీలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. గ్రామాల్లో 100శాతం పన్నులు వసూలు చేయాలని, నిర్లక్ష్యం వహిస్తే చర్యలు ఉంటాయన్నారు. సమావేశంలో కార్యదర్శులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ..

గట్టుప్పల్ ఎంపీడీఓ కార్యాలయంలో తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల డిస్ట్రిక్ట్ ఫోరం (టీపీఎస్‌డీఎఫ్) ఆధ్వర్యంలో ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను తహసీల్దారు రాములు, ఎంపీడీఓ మాధవరెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు ఎండీ షఫీ, కార్యదర్శులు పాల్గొన్నారు.

భార్యను హింసించిన భర్తపై కేసు నమోదు

నార్కట్‌పల్లి: అధికంగా కట్నం కావాలని భార్యను వేధిస్తూ గొడ్డలితో కొట్టి గాయపర్చిన భర్తపై నార్కట్‌పల్లి పోలీసులు గురువారం కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నార్కట్‌పల్లి మండలం షాపల్లి గ్రామానికి చెందిన భాషపాక సైదులు తన భార్య భాషపాక వరమ్మను అధికంగా కట్నం కావాలని వేధిస్తూ బుధవారం షాపల్లిలో తన ఇంట్లో గొడ్డలితో కొట్టాడు. ఆమెకు తీవ్ర గాయాలుకావడంతో చికిత్స నిమిత్తం కామినేని ఆస్పత్రికి తరలించారు. వరమ్మ తల్లి బొకరం రేణుక ఇచ్చిన ఫిర్యాదు మేరకు సైదులుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ క్రాంతికుమార్ తెలిపారు.

ఎస్‌ఐకి సెల్‌ఫోన్ అందజేత

నార్కట్‌పల్లి : మండలంలోని గోపలాయపల్లి గ్రామ సమీపంలో గల తందూరి చాయ్ హోటల్ వద్ద బుధవారం సాయంత్రం కొందరు టీ తాగడానికి వచ్చి సెల్‌ఫోన్ మర్చిపోయారు. దీంతో హోటల్ యజమాని దార యాదయ్య సదరు వ్యక్తులు మరిచిపోయిన సెల్‌ఫోన్‌ను గురువారం ఎస్‌ఐ క్రాంతికుమార్‌కు అందజేశారు. సెల్‌ఫోన్ పోగొట్టుకున్న వారు పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించాలని ఎస్‌ఐ తెలిపారు.

ఇంటింటి భగవాన్ నామ సంకీర్తనలు



ఇంటింటి భగవాన్ నామ సంకీర్తనలు కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు

చిట్యాల : మండలంలోని సుంకెనపల్లి గ్రామంలో శ్రీభావనరుషి కళానికేతన్ ఆధ్వర్యంలో ఇంటింటి భగవాన్ నామ సంకీర్తనలు కార్యక్రమాన్ని గురువారం శ్రీవిశ్వకర్మ మనుమయ సంఘం అధ్యక్షుడు పంతంగి మదనాచారి నివాసంలో నిర్వహించారు. భారతీయ సంస్కృతి సంప్రదాయాలు, ధర్మనిరతిని, సనాతన ధర్మాన్ని ప్రచారం నిర్వహించేందుకు గాను ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. 90నెలలుగా ప్రతి నెలా పౌర్ణమి రోజున ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో బడుగు శ్రీరాములు, పోలోజు రాజు, బడుగు బాలరాజు, బడుగు సావిత్రి, కోనం వినోద, ముషం ప్రమీల, పోలోజు వెంకటాచారి, గంజి మార్కెండేయులు, గట్టు రవి, పోలోజు కృష్ణాచారి, మార సంగమేశ్వర్, దార హరికుమార్, తిరుమలేష్, సింహాచలం, కూరెళ్ల నర్సింహచారి పాల్గొన్నారు.

కనీస పెన్షన్ రూ. 9 వేలకు పెంచాలి



ఈపీఎస్ కార్యాలయ అధికారికి వినతిపత్రం అందజేస్తున్న సభ్యులు

నల్లగొండ టూటౌన్ : ఈపీఎస్ పెన్షనర్లకు కనీస పెన్షన్ రూ.9వేలకు పెంచాలని తెలంగాణ ఆల్ పెన్షనర్లు అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ (టప్రా) జిల్లా ప్రధాన కార్యదర్శి పందిరి శ్యాంసుందర్ డిమాండ్ చేశారు. పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గురువారం అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈపీఎస్ కార్యాలయ అధికారికి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. దేశవ్యాప్తంగా 78లక్షల మంది ఈపీఎస్ పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలని అనేక సార్లు కేంద్ర ప్రభుత్వానికి విన్నవించినా స్పందన లేదన్నారు. ఉద్యోగులు, కార్మికులు పొదుపు చేసుకున్న సొమ్మును కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్లకు అప్పగిస్తున్న కారణంగా ప్రభుత్వ సహకార రంగ ఉద్యోగులకు కేవలం రూ.2వేలలోపు పెన్షన్ వస్తుందన్నారు. 2014 ఎన్నికల సందర్భంలో ఇచ్చిన హామీలను అమలుచేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షుడు కుకుడాల గోవర్ధన్, జిల్లా కోశాధికారి ఎండీ అబ్దుల్‌ఖాదర్, డివిజన్ కార్యదర్శి గుండాల భిక్షమయ్య పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో వీరబ్రహ్మేంద్రస్వామి బ్రహ్మోత్సవాలు



కల్యాణంలో పాల్గొన్న గ్రామస్తులు

కనగల్ : మండలంలోని పగిడిమర్రి గ్రామంలో వీరబ్రహ్మేంద్రస్వామి కల్యాణ మహోత్సవాలను గురువారం వేద పండితులు కనుల పండువగా జరిపించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన బత్తినోజు భూషణాచారి భాగ్యమ్మ, కాంతాచారి రాణి స్వామివారికి తలంబ్రాలు, పట్టువస్త్రాలు సమర్పించారు. కల్యాణ మహోత్సవానికి గ్రామస్తులు, మహిళలు అధికసంఖ్యలో హాజరై మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు గోలి జగాల్‌రెడ్డి, గోలి నర్సిరెడ్డి, సుంకిరెడ్డి కృష్ణారెడ్డి, ఇడుకుల్ల రవీందర్, మాజీ ఎంపీటీసీ సుంకిరెడ్డి వెంకట్‌రెడ్డి, సింగిల్‌విండో డైరెక్టర్ సింగం మల్లేష్, సుంకిరెడ్డి కేశవరెడ్డి, సత్తయ్య పాల్గొన్నారు.

మాదకద్రవ్యాల నిర్మూలనకు కృషిచేయాలి



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న నాయికులు

మునుగోడు : యువతను చెడువ్యసనాలకు బానిస చేసే మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రతిఒక్కరూ కృషిచేయాలని డీవైఎఫ్‌ఐ జిల్లా సహాయ కార్యదర్శి కట్ట లింగస్వామి అన్నారు. మాదకద్రవ్యాలలో కలిగే నష్టాలను వివరిస్తూ డీవైఎఫ్‌ఐ ఆధ్వర్యంలో ముద్రించిన సే నో టు డ్రగ్స్ 2025 క్యాలెండర్‌ను గురువారం మండల కేంద్రంలో ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. గంజాయి, మద్యంతో అనేక మంది తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని అన్నారు. అలాంటి వారిని గుర్తించి మంచిమార్గంలో నడిచేందుకు తోటి యువతి, యువకులు సహాయ పడాలన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు బొడ్డుపల్లి నరేష్, గణేష్, ఎండీ సిద్దిక్, నారబోయిన స్వామి తదితరులు పాల్గొన్నారు.

సేవాలాల్ జయంతి రోజు సెలవు ప్రకటించాలి



సమావేశంలో పాల్గొన్న నాయకులు

మర్రిగూడ : ఈ నెల 15న నిర్వహించే బంజారాల ఆరాధ్య దైవం సంత్‌సేవాలాల్ జయంతి రోజు ప్రభుత్వం సెలవు ప్రకటించాలని ట్రైబల్ టీచర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు సమావత్ హరికిషన్ అన్నారు. గురువారం మండలంలోని రాజాపేటతండాలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సేవాలాల్ మహారాజ్ జయంతి రోజు బంజారా ఉద్యోగులు, సంఘం నాయకులు పాల్గొననున్నందున ప్రభుత్వం సెలవు ప్రకటించాలన్నారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు వాంకుడోతు శ్రీనునాయక్, ఉపాధ్యక్షుడు ఉదావత్ లచ్చిరాంనాయక్, జిల్లా అధ్యక్షుడు కెతావత్ శ్రీరామ్, రంగారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్‌నాయక్, విఠల్‌నాయక్ పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలి

నల్లగొండ : బంజారాల ఆరాధ్యదైవం సంత్ సేవలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా ఈ నెల 15న గిరిజనులంతా మొక్కలు నాటాలని ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, ట్రైబల్ టీచర్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉదావత్ లచ్చిరామ్ అన్నారు. గురువారం పట్టణంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గత సంవత్సరం తాను సేవాలాల్ జయంతి సందర్భంగా ఇంట్లో నాటిన అరటి మొక్కను చూపారు.

కంతమహేశ్వరస్వామికి బోనాలు

మర్రిగూడ : మండల పరిధిలోని రాంరెడ్డిపల్లిలో కంతమహేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం గౌడ సంఘం ఆధ్వర్యంలో బోనాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు స్వామివారికి బోనాలు సమర్పించారు. కార్యక్రమంలో నాంపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెన్నమనేని రవీందర్‌రావు, ఆలయ కమిటీ చైర్మన్ కారింగు నరసింహ, బోయపల్లి యాదయ్య, రావుల రాములు, కొండ మహేందర్, కొండ కాటయ్య, మాదగోని నగేష్, బండి లక్ష్మయ్య, మాదగోని మధు, ఐతగోని పాండు, బండి సురేష్, ఉపేందర్, శ్రీనివాస్, సురేష్, రాజు గ్రామస్తులు పాల్గొన్నారు.

నీటిని పొదుపుచేయాలి

మర్రిగూడ : వేసవిని దృష్టిలో ఉంచుకొని నీటిని పొదుపుచేయాలని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం మండల కేంద్రంలో నీటి వినియోగ సదస్సులో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ జి.చినమునయ్య, పంచాయతీ కార్యదర్శి యూసుఫ్ పాల్గొన్నారు.

ఘనంగా విష్ణు సహస్ర పారాయణం

రామగిరి(నల్లగొండ) : నల్లగొండ పట్టణంలోని హిందూపూర్ శంకర ఆశ్రమంలో విష్ణు సహస్ర పారాయణ మహోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. శంకరానంద గిరి మహారాజ్ నాగ సాధు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో లలిత సహస్ర పారాయణం, పంచాక్షరి మహామంత్ర పారాయణం, రుద్ర పారాయణం చేశారు. ఈ నెల 16న పూర్ణాహుతి నిర్వహించి భక్తులకు అన్నదానం చేయనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో శివ దీక్ష స్వాములు ఉన్నారు.



హోమం చేస్తున్న శంకరానంద గిరి మహారాజ్

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



రామగిరి (నల్లగొండ) : పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు



నార్కట్‌పల్లి : అమ్మనబోలు హైస్కూల్‌లో..

నార్కట్‌పల్లి : మండలంలోని అమ్మనబోలు జెడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ శాఖల అధికారులుగా బాధ్యతలు నిర్వహించి అలరించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం శేఖర్‌రెడ్డి, శ్రీనివాస్, కావేరి, అనురాధ, శ్రీదేవి, లక్ష్మారెడ్డి, శారద, సుజాత, లక్ష్మమ్మ, పారిజాత, లింగయ్య, విజయకుమార్, నుస్రత్‌సుల్తానా, బాల భాస్కర్ తదితరులు ఉన్నారు.

రామగిరి(నల్లగొండ) : నల్లగొండ మండలంలోని పెద్దసూరారం జెడ్పీ హైస్కూల్‌లో గురువారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు, ఉన్నత అధికారుల వేషధారణలో అలరించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం రాధాకిషన్, ఉపాధ్యాయులు విజయ్‌కుమార్, సత్యబాబు, సరోజినీదేవి, జ్ఞానేశ్వర్ చారి, ఎస్.రమేష్, యాదయ్య, సఫియాబేగం తదితరులు పాల్గొన్నారు.